గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

- జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో వరద నీటిలో కొట్టుకుపోయిన భాను
- రెండు రోజులుగా గాలింపు చేపట్టిన ఫైర్ స్టేషన్ అధికారులు
- ఆస్పత్రికి వంద మీటర్ల దూరంలో వెలికితీత

7

కోయిల్‌సాగర్ నుంచి పాలమూరుకు..

4 వేల ఎకరాలకు అందించేందుకు నిర్ణయం

సాగునీరు

- కొండాపూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు
- వరదల సమయంలో నింపుకొని, గ్రావిటీ ద్వారా 25 చెరువులను నింపుకునేలా ప్రతిపాదన
- మహబూబ్‌నగర్ మండలంలోని దాదాపు 15 గ్రామాలకు ప్రయోజనం
- పూర్తయిన సర్వే.. త్వరలోనే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి అందజేత
- తక్కువ భూసేకరణతో నీరందించేందుకు కసరత్తు



కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో నిండు కుండలా ఉన్న నీళ్లు

మహబూబ్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పాలమూరు జిల్లాలో ఉన్న ఏకైక సాగునీటి ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నుంచి మరో 4 వేల ఎకరాలకు నీరందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వరదల సమయంలో ప్రాజెక్టు నిండిన తరువాత అదనంగా వచ్చే నీటిని ఎత్తిపోసుకుని, లిఫ్ట్ ద్వారా చెరువులు నింపుకుని పంటల సాగుకు అందించాలనే ప్రయత్నాలకు శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగానే ప్రాజెక్టు నుంచి మహబూబ్‌నగర్ మండలానికి సాగు నీరు అందించేందుకు హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థకు సర్వే బాధ్యతలు అప్పగించగా, దానిని పూర్తి చేశారు. కోయిల్‌సాగర్ సమీపంలోని కొండాపూర్ వద్ద లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి నీటిని ఎత్తిపోయనున్నారు. ఆ లిఫ్ట్ నుంచి పెర్కివీడ్ వద్ద సిస్టమ్ ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి కేశవాపూర్, మణికొండ మీదుగా మహబూబ్‌నగర్ మండలంలోని చెరువులను గ్రావిటీ ద్వారా నీటిని నింపుతారు. దాంతో ఆ చెరువుల కింద ఉన్న దాదాపు 15 గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయి. ఈ ప్రతిపాదనను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉండటంతో ప్రయత్నాలు మొదలుపెట్టారు.

సర్వే నివేదిక రాగానే అంచనాల తయారీ

ఎత్తిపోతల ఏర్పాటుకు సర్వే పూర్తి చేసిన ఏజెన్సీ డ్రాయింగ్స్‌ను అధికారులకు అందజేసిన వెంటనే అంచనాలు రూపొందించి, ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయనున్నారు. లిఫ్ట్ నుంచి సిస్టమ్ వరకు నీళ్లు రావడానికి పైపులు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా కాలువలు తీసి, చెరువులకు నీరు అందించాల్సి ఉంటుంది. వీటన్నింటికి అయ్యే బడ్జెట్‌తోపాటు భూసేకరణకు సంబంధించిన నివేదికను కూడా తయారు చేయాల్సి ఉంటుంది. ఈ లిఫ్ట్ పరిధిలో మండలంలోని దాదాపు 25 చెరువులను నింపనున్నారు. చెరువులను కూడా బలోపేతం చేయాల్సి ఉంటుంది. వీటన్నింటికి బడ్జెట్‌ను రూపొందించాల్సి ఉంది. అయితే భూసేకరణ చాలా తక్కువగానే ఉండనుందని అధికారులు చెబుతున్నారు. చెరువుల్లోకి నీటిని తెస్తే వాటికింద ఉన్న పొలాలకు ప్రస్తుతం అందుతున్న విధంగానే నీరు సరఫరా కానుంది. చెరువులకు నీరు తీసుకెళ్లడానికి మాత్రం కాల్వలను తవ్వాల్సి ఉంది.

ఆ గ్రామాలకు ప్రయోజనం

ఈ లిఫ్ట్ ద్వారా మండలంలోని 4 నుంచి 5 వేల ఎకరాలకు నీరందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాదాపు 15 గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది. ఇదే జరిగితే మహబూబ్‌నగర్ మండలం సస్యశ్యామలం కానుంది. వరదల సమయంలో చెరువులను నింపుకుంటే ఒక పంటకు ఢోకా ఉండదు. భూగర్భజలాలు కూడా పెరగనున్నాయి. మండలంలోని మణికొండ, కోటకదిర, ఓబ్లాయిపల్లి, మాచన్‌పల్లి, రాంచంద్రాపూర్, కోడూర్, అప్పాయపల్లి, జమిస్తాపూర్, బొక్కలోనిపల్లి, చౌదర్‌పల్లి, ధర్మాపూర్, అల్లీపూర్, వెంకటాయపల్లి గ్రామాలకు సాగునీరు అందనుంది.

త్వరలోనే కార్యరూపం

ఈ ప్రాజెక్టు తొందరలోనే కార్యరూపం దాల్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 4 వేల ఎకరాలు అంటే 0.5 టీఎంసీల నీరు అవసరమవుతాయి. ఇప్పటికే కోయిల్‌సాగర్ నుంచి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ తాగునీటి అవసరాల కోసం 0.5 టీఎంసీల నీటిని వినియోగించుకుంటున్నారు. రోజూ 28 ఎంఎల్‌డీల నీటిని వాడుకుంటున్నాం. ప్రస్తుతం కోయిల్‌సాగర్ నుంచి దేవరకద్ర, సీసీకుంట మండలాలకు సాగునీరు అందిస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ మండలానికి నీరందించే ప్రతిపాదన రావడంతో అక్కడి రైతులు ఏవిధంగా స్పందిస్తారో చూడాలి. వరదలు వచ్చే సమయంలో ప్రాజెక్టును నింపుకునే తరహాలోనే ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేయనుండటంతో కోయిల్‌సాగర్ కింద ప్రస్తుతం నీళ్లు ఇస్తున్న మండలాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు రెండు గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు





మహబూబ్‌నగర్, నారాయణపేటల్లో కృష్ణుడు వేషధారణల్లో చిన్నారులు



ఊట్కూర్‌లో గోపిక వేషధారణలో చిన్నారి

ముకుందా.. ముకుందా

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణల్లో ఆకట్టుకున్నారు. నారాయణపేటలో ఉట్లు కొట్టారు. మద్దిగట్లలో కృష్ణుడి పల్లకీ సేవలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు.

– ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్



నారాయణపేట చౌక్ బజార్‌లో ఉట్టి కొడుతున్న యువకులు



మద్దిగట్లలో కృష్ణుడి పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



మహబూబ్‌నగర్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో నృత్యం చేస్తున్న చిన్నారులు



కృష్ణ మండలం గుడెబల్లూరులో కోలాటం ఆడుతున్న గోపికలు

ప్రతీ నియోజకవర్గానికి రూ.65 లక్షల నిధులు



మాతా గంగాభవాని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ అరుణ

- ఎంపీ డీకే అరుణ
- చిన్నచింతకుంటలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి భూమి పూజ

చిన్నచింతకుంట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని, తనకు ఎంపీ కోటా కింద వచ్చే నిధులతో ఒక్కో నియోజకవర్గానికి రూ.65 లక్షల చొప్పున నిధులు ఇచ్చి, పనులు చేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ చెప్పారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలోని మాతాగంగా భవాని, వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లకు ఆమె శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ రూ.18 లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు చెప్పారు. త్వరలోనే వీటి నిర్మాణాలను ప్రారంభించుకుందామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు. ఈసారి సీసీ కుంట మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లను గెలిపిస్తే అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతీ రూపాయి ప్రజలకు చేరవేసే బాధ్యత తనదన్నారు. ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిస్తేనే రేపు రాష్ట్రంలో మనం అధికారంలోకి వస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణలో పలు అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు పద్మజారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ పవన్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, బీజేపీ నాయకులు నంబి, నరేందర్ జీ, పార్టీ మండల అధ్యక్షుడు దశరథ్, డాక్టర్ రాము, బాలస్వామి, పర్దిపూర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

భూత్పూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కల్లు తాగే అలవాటు ఉన్న ఓ మహిళ మతిస్థిమితం కోల్పోయి, అదృశ్యమైంది. ఈ సంఘటన శనివారం భూత్పూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బోయచెన్నమ్మకు కల్లుతాగే అలవాటు ఉంది. ఈ మధ్య మతిస్థిమితం కోల్పోయింది. శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయింది. ఈ విషయమై చెన్నమ్మ కుమారుడు బోయ శ్రీహరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సంగంబండ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

- 5 గేట్లు ఎత్తివేత 6
- 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. ఆ మొత్తం దిగువకు..

మాకు న్యాయం చేయాలి

- దామరగిద్ద మండలం కానుకుర్తిలో ప్లకార్డులతో విద్యార్థుల నిరసన 7

కరువు తీరేలా..

పాలమూరు, 'పేట' జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు

- నిండిన కుంటలు, చెరువులు
- పెరుగనున్న భూగర్భ జలాలు



అలుగు పారుతున్న నారాయణపేటలోని కొండారెడ్డిపల్లి చెరువు

మహబూబ్‌నగర్/నారాయణపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఈ ఏడాది వానాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. ఇప్పటికే వాగులు పొంగిపొర్లగా, చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు అలుగులు పారుతున్నాయి. భూగర్భ జలాలు కూడా పెరగనున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 72 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, నారాయణపేట జిల్లాలో 64 శాతం అధికంగా వర్షం కురిసింది. అధిక వర్షపాతంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాలకు గాను ఒక మహబూబ్‌నగర్ రూరల్ మండలం మినహా మిగతా అన్ని చోట్ల అధిక వర్షపాతం నమోదైంది. సాధారణం కన్నా 72.3 శాతం అధికంగా వర్షం కురిసింది. ఆగస్టు 15 నాటికి జిల్లాలో నగటున 312.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా, 539.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. దీంతో సాగు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే 2.05 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు ఉత్సాహంగా పంటలు వేస్తున్నారు.

మండలాల వారీగా..

సీసీకుంట మండలంలో సాధారణం వర్షపాతం 278.9 మిల్లీ మీటర్లు కురవాల్సి ఉండగా, 50.4 శాతం అధికంగా కురిసింది. కోయిలకొండలో 299.4 మిల్లీ మీటర్లకు 38.3 శాతం, గండీడ్ మండలంలో 317.7కు 44, హన్వాడలో 344.2కు 44.4, దేవరకద్రలో 329.3కు 55.9, అడ్డాకులలో 315.8కు 72.3, మూసాపేటలో 298.1కు 80.9, భూత్పూర్‌లో 317.8కు 101.7, మహబూబ్‌నగర్ అర్బన్‌లో 385.1కు 34.6, నవాబ్‌పేటలో 328.7కు 73.8, బాలానగర్‌లో 283.7కు 166.9, రాజాపూర్‌లో 280.4కు 82.6, జడ్చర్లలో 319.4కు 161.1, మిడ్జిల్‌లో 273.1కు 68.1, మహమ్మదాబాద్‌లో 318.1కు 83.1, కౌకుంట్లలో 302.2 మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను 73.5 శాతం అధిక వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ రూరల్‌లో మాత్రం సాధారణం కన్నా 16 మిల్లీ మీటర్లు అధికంగా నమోదైంది.

నారాయణపేట జిల్లాలో..

నారాయణపేట జిల్లాలో ఈ వానాకాలంలో ఈ నెల 16 వరకు 292.7 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 480.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. 187.6 మిల్లీ మీటర్ల అధిక వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మరికల్ మండలంలో 295.4 మిల్లీ మీటర్ల వర్షానికి 562.9 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా గుండుమాల్ మండలంలో 299.2 మిల్లీ మీటర్ల వర్షానికి 405.9 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది. దామరగిద్ద మండలంలో 303.5 మిల్లీ మీటర్లకు 473.2, నారాయణపేట 329.9కు 439.9, ఊట్కూర్‌లో 301కి 517.3, మాగనూర్‌లో 286.8కు 500.5, కృష్ణ మండలంలో 273.7కు 482.2, మక్తల్‌లో 259కి 420.8, నర్వలో 278కి 451.3, ధన్వాడలో 320.5కి 440.2, మద్దూర్‌లో 261.8కి 485.1, కోస్గిలో 337.9కి 573.4, కొత్తపల్లి మండలంలో 261.5 మిల్లీ మీటర్ల సాధారణ వర్షానికి 488.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

పాలమూరులో మోస్తరు వర్షం 6

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



డీఎస్‌ఏ వాలీబాల్ కోర్టులో ఎంపికలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

- రాష్ట్ర స్థాయి ఎంపికల్లో ప్రతిభ చాటాలి
- ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి
- ఉత్సాహంగా అండర్-15 వాలీబాల్ ఎంపికలు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శారదాబాయి అన్నారు. త్వరలో చైనాలోని షాంగ్లా నగరంలో నిర్వహించనున్న ప్రపంచ స్కూల్ అండర్-15 బాల, బాలికల వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు శనివారం స్టేడియంలో జిల్లా స్థాయి వాలీబాల్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 150 మంది బాల, బాలికలు పాల్గొన్నారన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 10 మంది బాలురు, 10 మంది బాలికలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరంతా ఈ నెల 18,19 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. పుణెలో జరిగే అండర్-15 వాలీబాల్ ట్రయల్స్‌కు రాష్ట్ర ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు పాల్గొనున్నారు. కార్యక్రమంలో పీడీలు రమేష్‌బాబు, నిరంజన్‌రావు శైలజ, శ్రీనివాసులు, రాంచందర్ పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలు..

బాలురు: పి. ప్రశాంత్, ఆర్.గౌతమ్, కే చరణ్, వి.రోహిత్, ఖాజా నిజాముద్దీన్, జీ వెంకటకార్తీక్, ఎం. బాలకృష్ణ, ఎండీ సూఫియన్.

బాలికలు: టీ బిందు, కె.మౌనిక, డి.కావ్య, ఎ.కృతిన, జీ సువర్ణ, కె.కె.శిరీష, సీ అలకనంద, ఎం. అక్షర, సీ కావేరి, జే అంజలి.

కలగానే కొత్త ఠాణాలు?

- నూతన మండలాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా మారని పరిస్థితి
- పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు కానరాని చర్యలు
- కాగితాలకే పరిమితమైన ప్రతిపాదన
- అత్యవసర సమయాల్లో తప్పని తిప్పలు



కోస్గి పోలీస్‌స్టేషన్

కోస్గి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నూతన ఠాణాల ఏర్పాటు కావడం లేదు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలో మండలాల విభజన జరిగింది. నూతనంగా ఏర్పాటైన మండలాల్లో అన్ని శాఖల కార్యాలయాలు వేర్వేరుగా ఏర్పాటుచేసినా పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుమాత్రం చర్యలు కనబడటం లేదు. నారాయణపేట జిల్లాలో 13 మండలాల్లో గుండుమాల్, కొత్తపల్లి కొత్త మండలాలు ఏర్పాటయ్యాయి. గుండుమాల్‌ను కోస్గి మండలం నుంచి వేరుచేసి నూతన మండలంగా ఏర్పాటు చేశారు. మండలంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 19,932 మంది ఉండగా, 10 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తపల్లి మండలాన్ని మద్దూర్ మండలం నుంచి వేరుచేసి నూతన మండలంగా ఏర్పాటు చేశారు ఇక్కడ 19,176 జనాభా ఉండగా 10 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అప్పటినుంచి రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, ఎంపీడీవో ఇతర శాఖలు రెండు మండలాలకు పాత మండలాలతో సంబంధం లేకుండా వేర్వేరుగా ఏర్పాటు చేశారు. కానీ శాంతిభద్రతల పరిరక్షణకు ఆవశ్యకత ఎంతో ఉన్నా నూతన పోలీస్‌స్టేషన్లు మాత్రం కొత్త మండలాల్లో ఏర్పాటు కాలేదు.

ఉమ్మడి మండలాలకు కలిపి ఒకే పోలీస్‌స్టేషన్

ఉమ్మడి మండలాలు మద్దూర్ కొత్తపల్లి కలిపి ఒక పోలీస్‌స్టేషన్, కోస్గి గుండుమాల్ మండలానికి కలిపి ఒకే పోలీస్‌స్టేషన్ ఉంది. కొత్తమండలాలు ఏర్పాటయ్యాక కొత్త పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కానీ నేటికీ అది కలగానే మిగిలిపోయింది. ఉమ్మడి మండలాలు భౌగోళికంగా పెద్దగా ఉండటంతో ఉమ్మడి పోలీస్‌స్టేషన్ ఉండటంతో పర్యవేక్షణ కష్టంగానే ఉంది. అత్యవసర సమయాల్లో తిప్పలు తప్పడం లేదు. ఏదైన ప్రమాదం లేదా గొడవ జరిగిందని సమాచారం అందితే గుండుమల్ మండలంలోని ఏదైన గ్రామానికి కోస్గి పోలీసులు వెళ్లాలన్నా లేదా కొత్తపల్లి మండలంలో ఏదైనా గ్రామానికి మద్దూర్ పోలీసులు వెళ్లాలన్నా సుమారు 20 నిమిషాల కాలం పట్టనుంది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లే సరికి గొడవలు మితిమీరి పెద్దదవుతున్న సందర్భాలు లేకపోలేదు.

కొత్త పోలీస్‌స్టేషన్ల వ్యవహారంపై మాకేమీ సమాచారం లేదు

కొత్త పోలీస్‌స్టేషన్ల వ్యవహారంపై మాకేమి సమాచారం లేదు. ఇప్పటికీ పాత పోలీస్‌స్టేషన్లు గుండుమాల్ కోస్గి పరిధి, కొత్తపల్లి మద్దూర్ పరిధి ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ వాటి పరిధి వరకు మాత్రమే ఉన్నాయి.

- సైదులు, సీఐ, కోస్గి

కొంత ఇబ్బందికరంగానే ఉంది

గుండుమాల్ మండలంలో కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. కానీ 100డయల్ వస్తే రాత్రిపూట కొంత ఇబ్బందికరంగానే ఉంది. గుండుమాల్ మండలంలోని సారంగరావ్‌పల్లి, సారంగరావ్‌పల్లి తండా అక్కడికి వెళ్లాలంటే కొంత సమయం పడుతుంది.

- బాల్‌రాజ్, ఎస్ఐ, కోస్గి

గొర్రెల కాపరులకు

దొంగల భయం

- గొర్రెల దొంగతనం మరచిపోకముందే మూడు గ్రామాల్లోని ఇళ్లలో చోరీ
- వెన్నాచేడ్‌లో 40 గొర్రెలు, కొంరెడ్డిపల్లిలో 38 గొర్రెలు చోరీ

గండీడ్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మూగజీవాల దొంగలతో మేకల, గొర్రెల పెంపకం దారులు బెంబేలెత్తున్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని వెన్నచేడ్, కొంరెడ్డిపల్లిలో దొంగలు దాడులకు పాల్పడి మొత్తం 78 గొర్రెలను అపహరించుకపోయారు. తమ జీవనోపాధి కోసం పేద బడుగువర్గాల ప్రజలు మూగజీవాలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దీన్ని కోసం గొర్రెలను, మేకలను పెంచుతూ వాటి పాలనలో భాగంగా సుదీర్ఘ ప్రాంతాలకు వాటి మేతకోసం వెళ్లవల్సి వస్తున్నది. ఈ తరుణంలో రాత్రి సమయాల్లో కొత్త ప్రాంతాల్లో వాటిని కాపాడుకోవడం కోసం నానా ఇబ్బందికి గురవుతున్నారు. కానీ వర్షాకాలం కావడంతో సొంత గ్రామంలోనే మేత దొరకడంతో , భూస్వాములు దగ్గర కొంత భాగంలో వాటిని మందలుగా నిలుపుతారు. ఈ సమయంలో రాత్రనక పగలనక వాటిని గమనిస్తూ రాత్రి సమయాల్లో అలసిపోయి నిద్రిస్తారు. ఇలాంటి సమయంలో అదనుగా చేసుకొని దొంగల ముఠాలు మూగ జీవాలను అపహరిస్తున్నారు. జూలై 31వ తేదీ రాత్రి కొంరెడ్డిపల్లి దగ్గర 38 గొర్రెలు, ఆగస్టు 8వ తేదీన వెన్నచేడ్ గ్రామ సమీపంలో 40 గొర్రెలను అపహరించారు. రాత్రి గొర్రెలను వాహనాల్లో తరలిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో మాకు కూడా ప్రాణభయం ఉందని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● ఎస్ఐ శేఖర్ రెడ్డిని వివరణ అడగగా.. ఎంక్వారీ చేయడం జరుగుతుంది.. తప్పకుండా దొంగలను పట్టుకొని గొర్రెల కాపరులకు న్యాయం చేస్తామని తెలిపారు.

ఇలాంటి దొంగతనం ఎప్పుడూ కాలేదు..



మేము చిన్నతనం నుంచి గొర్రెలను కాస్తున్నాం. కానీ ఇలాంటి దొంగతనం సంఘటనలు ఎప్పుడూ కాలేదు. గొర్రెల కాడికి పోవాలంటే భయం వేస్తుంది. దొంగలు వచ్చే సమయంలో మేము లేం. కానీ ఉంటే చంపే అవకాశాలున్నాయి. భయమేస్తుంది.

- చిలకల అంజిలయ్య వెన్నచేడ్

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

హన్వాడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పల్లెమోనికాలనీ గ్రామ పంచాయతీలోని కొత్తతండాకు చెందిన రాహుల్(21) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. రెండు రోజుల క్రితం తండాకు చెందిన రాజునాయక్ దారి విషయంలో రాహుల్‌తో గొడవ పడ్డాడు. అయితే మనస్తాపానికి గురైన రాహుల్ శనివారం ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. తండ్రి వెంకట్ నాయక్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భవనం ఒకటే.. విభాగాలే నాలుగు

- ఒకే గదిలో నాలుగు విభాగాల ఉద్యోగుల విధులు
- తికమక పడుతున్న ప్రజలు

విద్యుత్ శాఖలో సమన్వయం అంటే ఇదేనేమో?



నాలుగు శాఖలు కొనసాగుతున్న ఒకే శిథిల భవనం



తన సహ ఉద్యోగితో కలిసి ఇరుకు గదిలో విధుల్లో ఏఈ

అయిజ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇరుకు గదిలో నాలుగు విభాగాల ఉద్యోగులు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి అయిజ విద్యుత్ శాఖలో ఏర్పడింది. ఒకే కార్యాలయంలో నాలుగు విభాగాల అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో అధికారులకు ఇబ్బందులు కలగటమే కాకుండా, వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. ఆ భవనం సైతం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం ఒకే భవనంలోని రెండు గదులలో విధుల నిర్వహణ కొనసాగుతోంది. కస్టమర్ సర్వీసు సెంటర్‌లో ఇద్దరు ఉద్యోగులు విధులు ఈ భవనంలోనే ఉండటంతో ఎక్కడ ఏ సమాచారం అందుతుందో తెలియటం లేదు. పని నిమిత్తం వచ్చిన వినియోగదారులు అక్కడ కొనసాగుతున్న నాలుగు విభాగాల ఉద్యోగులతో తికమక పడుతున్నారు. వచ్చిన వారు అసౌకర్యానికి గురవుతున్నారు.

ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయం...

ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయం విధులు ఇక్కడే నిర్వహిస్తున్నది. వినియోగదారుల నుంచి వసూలు చేసిన విద్యుత్ బిల్లుల నగదు, వినియోగదారులు తమకు కావాల్సిన విద్యుత్ వస్తు పరికరాలకు సంబంధించిన నగదు చెల్లింపులు ఇక్కడే జరుగుతున్నాయి. ఇందులో ఐదుగురు విధులు నిర్వహిస్తున్నారు.

ఏఈ కార్యాలయం

ఏఈ కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగులు విధులు సైతం ఇక్కడే నిర్వహిస్తున్నారు. ఇందులో 14 మంది ఉన్నారు. విద్యుత్ ఏఈ, ఏఈఏ, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు ఉన్నారు.

విద్యుత్ ఏడీఈ సబ్ డివిజన్ కార్యాలయం

2017 సంవత్సరంలో అయిజకు విద్యుత్ ఏడీఈ సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు ప్రాంతాలకు మాత్రమే ఈ అవకాశం దక్కింది. ఒకటి కొత్తూరు కాగా మరొకటి అయిజ కావటం గమనార్హం. దీనితో అయిజ వాసులకు, అధికారులకు వ్యయప్రయాసలు తగ్గే అవకాశం ఏర్పడింది. గద్వాల రెవెన్యూ డివిజన్‌లోని అలంపూర్ తాలూకాలోని అయిజ, రాజోళి, గద్వాల తాలూకాలోని మల్దకల్, గట్టు మండలాలను ఏకం చేసి అయిజలో విద్యుత్ ఏడీఈ సబ్ డివిజన్‌ను ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. జీవో 52, 10 ఫిబ్రవరి 2017న సీఎండీ టీఎస్ఎస్‌పీడీసీఎల్ నుంచి ఆదేశాలతో ఏడీఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఎలక్ట్రిసిటీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో కొత్త మీటర్లకు గద్వాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. విద్యుత్ సమస్యలకు సంబంధించిన ప్రతీ సమస్యను ఇక్కడే పరిష్కరించుకునే వీలుంది. ఉన్నత స్థాయి అధికారులు అందుబాటులో ఉండటంతో కింది స్థాయి ఉద్యోగులు సక్రమంగా పనిచేసే వీలుంది. దీంతో విద్యుత్ వినియోగదారులకు ఉన్నత స్థాయి అధికారులు అందుబాటులో ఉండటంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయి.

8 సంవత్సరాలు పూర్తి అయిన కార్యాలయం ఏర్పాటు జరగలేదు. కార్యాలయం ఏర్పాటును త్వరితగతిన ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏడీఈ వివరణ

ఈ విషయమై అయిజ విద్యుత్ ఏడీఈ నీలి గోవింద్‌ను వివరణ కోరగా ఏడీఈ కార్యాలయం సబ్ డివిజన్ భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపటం జరిగింది. స్థలం సైతం అందుబాటులో ఉంది. నిధులు విడుదల అయిన వెంటనే పనులు ప్రారంబిస్తాం.

నిండుకుండలా కోయిల్‌సాగర్

- 2 గేట్ల ఎత్తివేత

దేవరకద్ర, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండి నిండుకుండలా తలపిస్తున్నది. దీంతో ప్రాజెక్టు అధికారులు రెండు గేట్లను ఎత్తి నీటిని కిందికి వదిలారు. శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 32 అడుగుల వద్ద నీటితో కళకళలాడుతోంది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు శుక్రవారం ఒక గేట్‌ను ఎత్తి కిందికి నీటిని విడుదల చేశారు. రాత్రి కురిసిన వర్షానికి పైభాగం నుంచి నీటిరాక పెరగడంతో శనివారం ఉదయం మరో గేటును వదిలారు. 1000 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నదని ఆ శాఖ ఈఈ ప్రతాప్‌సింగ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 32.5 అడుగులు కాగా, 32 అడుగులకు చేరింది. ప్రాజెక్టులోకి ఇంకా నీరు వచ్చి చేరితే మరికొన్ని గేట్లను తెరిచే అవకాశం ఉందన్నారు.



సంగంబండ జలాశయం 5 గేట్లు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న నీరు

సంగంబండ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

మక్తల్‌రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మక్తల్ మండలంలోని సంగంబండ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. ఎగువ నుంచి పెద్ద వాగు వరద ఎక్కువ వస్తుండటంతో శనివారం 5 గేట్లు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. 2500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 2500 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉందని, రిజర్వాయర్ నీటి పూర్తి సామర్థ్యం 3.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.77 టీఎంసీలు ఉందని ఇరిగేషన్ డీఈ సురేష్ తెలిపారు.

ప్రాజెక్టు వద్ద సందర్శకుల సందడి

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండి గేట్లను తెరవడంతో ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడంతో ప్రాజెక్టు వద్ద సందడి నెలకొన్నది. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలో తీస్తూ మరికొందరు చేపలను పట్టి ఆనందంగా గడిపారు.

డిండి వద్ద పర్యాటకుల సందడి

- పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ
- ప్రాజెక్టుల వద్ద సందర్శకుల సందడి

అచ్చంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంది. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి 765పై నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల సరిహద్దుగా దుందుబీ నదిపై నిర్మించిన డిండి పాజెక్టుతో పాటు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దుగా నిలుస్తున్న శ్రీశైలం ప్రాజెక్టులో నీరు దిగువకు ఉరలేస్తున్నది. అక్కడి అందాలను తిలకించేందుకు శ్రీశైలం వెళ్లే భక్తులే కాకుండా పర్యాటకులు ప్రాజెక్టుల వద్ద సందడి చేస్తున్నారు. 1943 నైజాం కాలంలో దుందుబీపై 2.45 టీఎంసీల సామర్థ్యంతో డిండి ప్రాజెక్టును నిర్మించారు. ప్రస్తుతం ఎగువ నుంచి 3200 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది. దీంతో అదే స్థాయిలో దిగువకు నీరు ఉరకలేస్తోంది. పర్యాటకులు మొబైల్ ఫోన్లలో కృష్ణమ్మ పరవళ్లను, జాలువారే దుందుబీ అందాలను బంధిస్తూ సెల్ఫీలతో పోటీ పడుతున్నారు. ఒక్కో దశలో ప్రమాదాన్ని కూడా లెక్కచేయకుండా ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. సందర్శకులు భారీగా తరలివస్తుండటంతో ప్రాజెక్టుల వద్ద వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో ప్రయాణంలో డిండి ప్రాజెక్టు వద్ద కొద్దిసేపు ఆగి ప్రవహిస్తున్న దుందుబీని వీక్షిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకుటున్నారు. ఇదే మార్గంలో శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తులు పాతాళగంగ వద్ద ఆగి కృష్ణవేణి సోయగాలను చూసి తరిస్తున్నారు. ఎగసి పడుతున్న తుంపర్లతో ఘాట్‌రోడ్‌లలో ప్రయాణించే టూరిస్టులు సంభ్రమాశ్చర్యానికి లోనవుతున్నారు. నీటి ప్రవాహం వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.



జాలువారుతున్న డిండి ప్రాజెక్టు



డిండి ప్రాజెక్టు వద్ద ట్రాఫిక్ జామ్

శాంతించిన దుందుభీ ప్రవాహం

తాడూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో ప్రవహించే దుందుబీ నది ప్రవాహం శనివారం శాంతించింది. గత రెండు రోజులుగా వర్షాలు అంతంత మాత్రంగానే కురుస్తున్న నేపథ్యంలో వరద ఉధృతి లేకపోవడం మూలంగా దుందుబీ నది ప్రవాహం తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ సిర్సవాడ వద్ద దుందుబీ నదిలో ఉన్న కాజ్‌వేపై నుంచి పారుతుండడంతో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. మొత్తంగా గత ఆరు రోజులుగా దుందుబీ నది ప్రవాహం కొనసాగుతున్నది.

పాలమూరులో మోస్తరు వర్షం

మహబూబ్‌నగర్/ నారాయణపేట/ గద్వాల/ వనపర్తి/ నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కొద్దిరోజులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం రాత్రి జిల్లాలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. శనివారం వాతావరణం పొడిగా ఉన్నది. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో 34.3 మి.మీ., హన్వాడలో 25.6, మిడ్జిల్‌లో 19.3, కోయిలకొండలో 16.7 మహబూబ్‌నగర్ రూరల్, మూసాపేట, భూత్పూర్ మండలాలలో 14 మి.మీ. వర్షపాతం నమోదైంది. నారాయణపేట జిల్లా కేంద్ర మండలంలో 61.3 మి.మీ., వర్షపాతం నమోదైంది. ఊట్కూర్ మండలంలో 48.3, దామరగిద్ద మండలంలో 38.0, ధన్వాడ మండలంలో 26.8, మరికల్ మండలంలో 16.0, కొత్తపల్లి మండలంలో 12.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాల్లో కూడా జల్లులు పడ్డాయి. వనపర్తి జిల్లా వ్యాప్తంగా చిరుజల్లులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. ఇటీవలే కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఉపశమనం పొందుతున్నారు. జిల్లాలో వ్యవసాయ పనులు కూడా ఊపందుకున్నాయి. జిల్లాలో అత్యధికంగా ఘణపూర్ మండలంలో 25.2 మి. మీ, అత్యల్పంగా అమరచింతలో 0.9 మి. మీ వర్షపాతం నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సగటు వర్షపాతం 6.5 మిల్లీ మీటర్లు నమోదైంది. అత్యధికంగా ఉప్పునుంతల మండలంలో 17.2 మిల్లీ మీటర్ల వర్షం కురువగా అత్యల్పంగా తెలకపల్లిలో 1.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అదేవిధంగా పెద్దకొత్తపల్లిలో 15.2 మి.మీ., బిజినేపల్లిలో 12.8, ఉర్కొండలో 12.6, కల్వకుర్తిలో 10.4, లింగాలలో 8.6, వెల్దండలో 8.2, అచ్చంపేటలో 8.2, నాగర్‌కర్నూల్‌లో 7.8, తాడూరులో 7.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మిగతా మండలాల్లో 1.4 నుంచి 6.2 మిల్లీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది.

చెర్లతిర్మలాపూర్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

కందనూలు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల కారణంగా చెర్లతిర్మలాపూర్ వెళ్లే రోడ్డుపైకి వరద నీరు చేరడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోగా, శనివారం స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెర్లతిర్మలాపూర్ నుంచి చెర్లటిక్యాల మీదుగా నాగర్‌కర్నూల్ పట్టణానికి వచ్చే రోడ్డును మరమ్మతులు చేసి గ్రామస్థులకు రోడ్డు సదుపాయం కల్పించాలని పంచాయతీరాజ్ శాఖ ఈఈ విజయ్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

పిల్లర్ దిమ్మెలతో

ఆగిపోయిన వంతెన

- అవస్థలు పడుతున్న అన్నదాతలు
- నిధులు మంజూరైనా నిర్మాణం పూర్తి కాని వంతెన
- పిల్లర్ దిమ్మెలతో ఎక్కిరిస్తున్న వంతెన
- వాగు దాటలేక ప్రమాదాలకు గురవుతున్న రైతులు



తీగలపల్లి పెద్దకొత్తపల్లి మధ్యన ఉధృతంగా ప్రవహిస్తున్న బావాయిపల్లి వాగు



నాగులపల్లి వాగులో పిల్లర్ దిమ్మెల వరకు నిలిచిన వంతెన

కోడేరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలో వాగుపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరై పనులు ప్రారంభించి మధ్యలో ఆపేసిన వంతెనలతో అవస్థ లు పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కోడేరు మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో వాగుపై వంతెన నిర్మాణం కోసం 2 కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, కానీ కాంట్రాక్టర్ పిల్లర్ దిమ్మెల వరకు నిర్మాణం చేసి వదిలి వేశారు. బావాయిపల్లి వాగుపై వంతెన నిర్మాణం కోసం గతంలో 95 లక్షలు మంజూరయ్యాయని, ఆ తరువాత ఇదే వంతెనకు అంచనాలు మార్చి 6 కోట్ల రూపాయలు మంజూరు అయి టెండర్ పూర్తి చేసి కాంట్రాక్ట్‌కు అప్పగించారు. శిలాఫలకం వేసి ప్రారంభం చేసినా అది నేటికీ శిలాఫలకం అలాగే ఉంది. కానీ వంతెన మాత్రం పూర్తి కాలేదు. కోడేరు, పసుపుల మధ్యన పసుపుల వాగు, ఖానాపూర్, జొన్నలబొగుడ రిజర్వాయర్ మధ్యన ఖానాపూర్ వాగుపై వంతెన లేక రాకపోకలు స్తంభించి గ్రామ గ్రామానికి సంబంధాలు తెగిపోతాయి. ఏ చిన్నపాటి వర్షం వచ్చినా వాగు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఈ వాగులో బైకులు, ట్రాక్టర్లు, మనుషులు కొట్టుకుపోవడం జరుగుతోంది. ఇదివరకు ఖానాపూర్ వాగులో మనిషి కూడా చనిపోవడం జరిగింది. ప్రజాప్రతినిధులను, అధికారులను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వాగులపై వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు. వాగులు వచ్చినప్పుడు రెవెన్యూ అధికారులు, పోలీసులు పహరా కాస్తూ ఉంటారు కానీ వంతెన నిర్మాణాలు మాత్రం పూర్తి కావడం లేదు.

వంతెన నిర్మాణం చేపట్టండి



అచ్చంపేట వయా పెద్దకొత్తపల్లి, వనపర్తి ప్రధాన రహదారి ఈ రోడ్డుపై బావాయిపల్లి వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో ట్రాక్టర్లు పెద్ద వాహనం ట్రాలీ కూడా వరదలకు కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయి. అవేకాక ట్రాక్టర్లు, బైకులు, మనుషులు వరద ఉధృతికి కొట్టుకుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. వనపర్తి నుంచి అచ్చంపేట వెళ్లాలంటే ఈ దారిపై సుమారు 25,30 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డుపై ఎక్కువగా వెళ్తూ ఉంటారు. ఈ వాగుపై వంతెన నిర్మాణం ఎంతో అవసరం. ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు హామీ ఇవ్వడం మరిచిపోవడం జరుగుతూ ఉంది. ఇప్పటికైనా వంతెన నిర్మాణం పూర్తి చేయాలి.

- నాగన్న బావాయిపల్లి

కందనూలు నుంచి

కోడేరుకు రాకపోకలు బంద్

కోడేరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం నుంచి మండలానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పేరుకు మాత్రమే మండలం కానీ అభివృద్ధిలో మాత్రం శూన్యం. అన్ని మండలాల కన్నా వెనుకబడింది కోడేరు మండలం. ఏ కొద్దిపాటి చినుకులు పడినా రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా ఉండి రాకపోకలు నిలిచిపోతున్నాయి. గ్రామాల నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తలప్రాణం తోకకు వస్తుందని మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలం నుంచి ఎటు వెళ్లాలన్న వాగులు దాటి వెళ్లాల్సిందేనని, వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టకపోవడంతో వర్షాలు వచ్చిన సమయంలో రోజుల కొద్ది మండలానికి గ్రామాలకు రవాణా స్తంభించి రాకపోకలు నిలిచిపోయాయన్నారు. కోడేరు మండలం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి ఏదుల రిజర్వాయర్ కట్టపై తీగలపల్లి నుంచి నాగాపూర్ వరకు మట్టి రోడ్డు, వర్షాలకు గుంతలు పడి ద్విచక్ర వాహనాలు, బస్సులు నడవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడితే 10, 15 రోజుల రవాణా పూర్తిగా స్తంభిస్తుందన్నారు. తీగలపల్లి కట్టపై బీటీ రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు వేసి కాంట్రాక్టర్‌కు అప్పగించిన పనులు ప్రారంభించడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జిల్లా కేంద్రానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


ఇప్పలపల్లి అంజిలయ్య (ఫైల్)

తిమ్మాజిపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన ఇప్పలపల్లి అంజిలయ్య(68)అనే వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గత కొన్నాళ్లుగా కంటి చూపు తగ్గిపోవడం అంజిలయ్య రోజు మాదిరిగానే శనివారం పొద్దున్నే 5గంటల సమయంలో కావేరమ్మ చెరువు కట్ట ప్రాంతానికి బహిర్భూమికి వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కింద పడిపోయాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అటుగా వెళ్తూ కింద పడిపోయిన అంజిలయ్యను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే అతను మృతి చెంది ఉన్నాడు. మృతుడి చిన్న కుమారుడు శ్రీనాథ్ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసే విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య బచ్చమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మురికి కాల్వలో పడి కార్మికుడు..

వనపర్తి రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మురికి కాల్వలో పడి గ్రామ కార్మికుడు మృతి చెందిన సంఘటన వనపర్తి మండల పరిధిలోని అంకూరు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన రాములు (40) గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామ కార్మికుడిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగా ఉండే డ్రైనేజీల్లో చెత్తా చెదారాన్ని తీసేందుకు వెళ్లాడు. మురికి కాల్వను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కాలువలో పడ్డాడు. ప్రమాదంలో రాములుకు ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జలంధర్‌రెడ్డి తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

జడ్చర్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో వరద నీటిలో గల్లంతయిన యువకుడి మృతదేహం శనివారం ఉదయం లభ్యమయ్యింది. జడ్చర్ల మండలం బోయిలకుంట్లకు చెందిన భాను(24) తన స్నేహితులతో కలిసి గురువారం సాయంత్రం వరద నీటిలో చేపలు పట్టేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు అందులో పడ్డాడు. వరద నీటి ప్రవాహంలో గల్లంతయ్యాడు. జడ్చర్ల ఫైర్‌స్టేషన్ అధికారులు గత రెండు రోజులుగా భాను కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆసుపత్రికి సుమారు వంద మీటర్ల దూరంలో మృతదేహం లభ్యమయ్యింది.

యువతి అదృశ్యం

రాజాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి శుక్రవారం అదృశ్యమైనట్లు ఎస్ఐ శివానందం గౌడ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన యువతి సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో, చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో యువతి తండ్రి రంగారెడ్డి జిల్లా కేశంపేట తండాకు చెందిన ఓ వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


కిరాణ దుకాణంలో చోరీ


వెంకటాపూర్ గ్రామంలో చోరీకి గురైన కిరాణం షాపు

అయిజ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని కిరాణం దుకాణంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన చరణ్ శుక్రవారం రాత్రి తన కిరాణం దుకాణానికి తాళం వేసుకుని ఇంటికి వచ్చాడు. శనివారం ఉదయం షాపునకు వెళ్లాడు. అక్కడ ఉన్న తాళం పగలగొట్టి ఉండ టాన్ని గమనించాడు. వెళ్లి చూస్తే రూ. 15 వేల విలువ గల నిత్యావసర స రకులు, పెట్రోల్ నిల్వ ఉంచిన డబ్బాను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపా రు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

కష్టపడ్డారు.. అవార్డులు అందుకున్నారు

ఒకప్పుడు చేనేత వృత్తిలో దుర్భర పరిస్థితి ఎదుర్కొన్న కార్మికులు ప్రస్తుతం ఆ వృత్తిపై పెరుగుతున్న ఆదరణ.. ప్రభుత్వ ప్రోత్సాహంతో రెట్టింపు ఉత్సాహంతో నేత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. అప్పట్లో రాష్ట్రంలో ఒకవైపు మాస్టర్ వీవర్స్ పెరిగి శ్రమ దోపిడీ.. మరోవైపు వృత్తిలో గిట్టుబాటు ధర లేక వలస వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. నేడు అదే కార్మికులు నేత పనిలో తమ నైపుణ్యాన్ని పెంచుకొని పోగొట్టుకున్న ప్రదేశంలోనే వెతుక్కున్న చందంగా ఆ వృత్తిలో రాణిస్తుండటం గమనార్హం.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నుంచి అవార్డు అందుకుంటున్న దేవరకొండ లచ్చన్న


గత ఏడాది రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న అమరచింత నేత కార్మికులు

- నేత పనిలో రాణిస్తున్న కార్మికులు
- ప్రతీ ఏటా రాష్ట్ర అవార్డుకు అమరచింత చేనేత కార్మికులు

అమరచింత, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చేనేత పనిలో రాటుదేలుతున్న నేత కార్మికులు దిన దినం వృత్తి నైపుణ్యాన్ని పదును పెడుతూ వస్తున్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా చేనేత వృత్తిపై మగువల మనసు దోచుకునే విధంగా నూతన డిజైన్లను రూపొందించి కొత్త కొత్త పట్టు చీరలను తయారు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం అమరచింత చేనేత కార్మికులు రాష్ట్ర స్థాయిలో రాణించి అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర చేనేత జౌళి శాఖ వారు రాష్ట్రస్థాయిలో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు వనపర్తి జిల్లాలో నలుగురుని ఎంపిక చేశారు. అందులో అమరచింతకు చెందిన ఇద్దరు నేత కార్మికులు ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన దేవరకొండ లచ్చన్న సైడ్ లోన్ సిల్క్ పట్టు సారీ ప్రత్యేక డిజైన్‌లో రూపొంది అవార్డుకి ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన మహంకాళి సులోచన అమేళా బీర్ బూటా బార్డర్‌తో పట్టు శారీ నేసి పురస్కారానికి ఎంపికయ్యారు. గత ఏడాది పట్టణానికి చెందిన గాజుల వెంకటేష్ 480 పన్నుల కొంగు చీరను నేసి అవార్డు తీసుకోగా, అదే ఏడాది పట్టణానికి చెందిన చిన్న సీతారాములు కంచికోటమ్మ టర్నింగ్ పట్టు చీర నేసి అవార్డు తీసుకున్నారు.

ఇదిలా ఉండగా అమరచింత చేనేత సహకార సంఘం పరిధిలో ఉన్న తిప్పడంపల్లి గ్రామానికి చెందిన షీలా బుడ్డన్న కొమ్మ బూటా సైడ్ డిజైన్‌తో పట్టు చీర నేసి ఈ ఏడాది అవార్డుకు ఎంపికయ్యారు.

అలాగే, గత ఏడాది అదే గ్రామం నుంచి సత్యన్న కోటకొమ్మల పట్టు చీర యంత్ర సాయం లేకుండా పూర్తిగా చేతితో నేసి రాష్ట్ర స్థాయిలో అవార్డు తీసుకున్నాడు. ఇలా ప్రతీ సంవత్సరం రాష్ట్ర స్థాయి పురస్కారాలకు అమరచింత చేనేత కార్మికులు ఎంపికవుతూ.. రాణిస్తుండటంతో పలువురు అభినందిస్తున్నారు.


రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన పట్టు చీరతో అవార్డు గ్రహీత సులోచన

ఎంపిక విధానం ఎలా...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే చేనేత కార్మికుల రాష్ట్ర అవార్డుల్లో అత్యంత పారదర్శకంగా తీసుకుంటారు. రాష్ట్ర స్థాయిలో రాణించిన కార్మికులను కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును అందజేస్తారు.

ఇందులో భాగంగా చేనేత కళాకారులు డిజైనింగ్ వృత్తిలో నైపుణ్యం కలిగిన వారి నుంచి కలెక్టర్ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ వారు దరఖాస్తు లను ఆహ్వానిస్తారు.

నేత కార్మికుల దరఖాస్తులను పరిశీలించి రాష్ట్ర స్థాయిలో డిజైనింగ్ , వీవింగ్ రెండు కేటరిగిలో అత్యంత ప్రతిభ కలిగిన కార్మికులను రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేస్తారు.

ఎంపికైన నేత కార్మికులను ప్రతీ ఏడాది ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి చేతుల మీదుగా కార్మికులను సత్కరించి అవార్డుతో పాటు 25వేల చెక్కును అందజేస్తారు.

అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది



అనేక సంవత్సరాలుగా చేనేత వృత్తిని నమ్ముకొని ముందుకు వెళ్తున్న 90 ఏళ్ల వయసులో ఇంకా చేనేత పనిలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల తమ లాంటి సీనియర్ నేత కార్మికులతో పాటు చేనేత వృత్తిని నమ్ముకున్న వారందరికీ ఎంతగానో నూతన ఉత్సాహం కలుగుతుంది.

- దేవరకొండ లచ్చన్న, అవార్డు గ్రహీత, అమరచింత

నేత పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలి



చేనేత కార్మికులు నమ్ముకున్న వృత్తిలో కళా నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారు. నేత కార్మికులు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ప్రతిభ కలిగిన కార్మికులను ప్రభుత్వం పారదర్శకంగా గుర్తించి ప్రోత్సహిస్తున్నది.

- గోవిందయ్య, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకుడు

పల్లా నారాయణశర్మ మరణం తీరని లోటు


కవి పల్లా నారాయణ శర్మ (ఫైల్)

వనపర్తి రాజీవ్ చౌరస్తా, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వనపర్తికి చెందిన ప్రముఖ కవి పండితుడు కవిచంద్ర పల్లా నారాయణశర్మ (98) మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా జిల్లా విద్యాశాఖలో తెలుగు భాషోపాధ్యాయులుగా పని చేసిన ఆయన సంస్కృతాంధ్ర భాషల్లో గొప్ప పండితుడిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఎన్నో సాహిత్య సమావేశాలలో అవధానాలలో పాల్గొని సత్కారాలను అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత పల్ల అని కొనియాడారు. కళాభ్యుదయం, భద్రగిరి శతకం, రంగనాయక్ సుప్రభాతం, కేతేపల్లి ఆంజనేయ రామచంద్ర శతకం మొదలైనవి పల్లా నారాయణశర్మ రచనలని గుర్తు చేశారు. ఆయన మరణం పట్ల సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి, సందాపురం బిచ్చయ్య, ఆకుల శివరాజలింగం, కొత్తకాపు నారాయణరెడ్డి, జనజ్వాల బైరోజు చంద్ర శేఖర్, డాక్టర్ బి. శ్యాంసుందర్, బండారు శ్రీనివాస్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్, ఉప్పరి తిరుమలేశ్, బొజ్జిబాబు తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మా ఊరికి బీటీ రోడ్డు వేయాలి

కొత్తపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిషన్‌నగర్ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు. కొన్నేళ్ల క్రితం నుంచి గ్రామ రహదారి బాగును ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇరువైపులా కంపచెట్లు మొలవడంతో రోడ్డు కన్పించకుండా పోయిందని పేర్కొన్నారు. దీంతో తాము భూనీడు వీధుల గుండా భూనీడు బస్టాండ్‌కు వెళ్లి ప్రయాణాలు కొనసాగిస్తున్నామని, గ్రామం నుంచి పేట రోడ్డుపైకి వచ్చి బస్సెక్కాల్సి వస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని రహదారులను బీటీగా మారుస్తున్న అధికారులు తమ గ్రామంలో కూడా బీటీ వేసి రహదారిని బాగు చేయాలని గ్రామస్థులు పోలీస్ ముకుంద, కుమ్మరి గణేష్, రాఘవేందర్ రెడ్డి తదితరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


కిషన్‌నగర్ గ్రామానికి బీటీ వేయాలని కోరుతున్న గ్రామస్థులు

మాకు న్యాయం చేయాలి

- ప్లకార్డులతో విద్యార్థుల ఆందోళన


న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఆందోళన తెలుపుతున్న విద్యార్థులు

దామరగిద్ద, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న మాకు, మా గ్రామ రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామ పంచాయతీ ముందు ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు నినాదాలు చేశారు. బలవంతపు భూసేకరణ ఆపాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పై విషయాలపై ప్రభుత్వం స్పందించి రైతులకు మా తల్లిదండ్రులకు, మాకు న్యాయం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి

- కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకుల విన్నపం


రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను కలిసిన కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు

కొల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ ముదిరాజ్ కమ్యూనిటీ సంఘం నాయకులు శనివారం రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి తమ సమస్యలను లిఖిత పూర్వకంగా వివరించారు. కొల్లాపూర్ పట్టణంలోని సురభి రాజాబంగ్లా దక్షిణ భాగంలో నిర్మిస్తున్న కొల్లాపూర్ ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణంపై ఎదురవుతున్న సమస్యలను ముదిరాజ్ కమ్యూనిటీ సంఘం కొల్లాపూర్ అధ్యక్షుడు జూపల్లి నాగేంద్రం గౌరవ అధ్యక్షుడు భయ్యా వెంకటస్వామిలు వారికి క్లుప్తంగా వివరించారు. గతంలో మునిసిపల్ కమిషనర్‌గా పని చేసిన అధికారి ముదిరాజ్ భవనంపై ఇచ్చిన తప్పుడు ప్రొసీడింగ్ విషయంపై పూర్తిస్థాయి వివరాలతో డాక్యుమెంట్లతో అందజేశారు. ఈ విషయాలపై వారు సానుకూలంగా స్పందించారని సంఘం నాయకులు తెలిపారు. కొల్లాపూర్ ముదిరాజ్ భవన్ నిర్మాణానికి ఎల్లప్పుడు తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారని ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఒక బీసీ నాయకునిగా బీసీ కమ్యూనిటీ భవనంపై, బీసీలపై జరిగిన ఈ అన్యాయాన్ని తప్పనిసరిగా సరి చేసేందుకు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నట్లు తెలియజేశారు. వారిని కలిసిన వారిలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి పగిడాల సుధాకర్, కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జూపల్లి నాగేంద్రం, గౌరవ అధ్యక్షుడు బయ్యా వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ముదిరాజ్, సీనియర్ నాయకుడు ఎస్ఎన్ రాజు తదితరులు ఉన్నారు.

బారులు తీరినా.. బస్తా అందలే..


అమరచింతలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

- యూరియా కోసం రైతన్న అగచాట్లు

అమరచింత, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతన్నకు అగచాట్లు తప్పడం లేదు. రాత్రనక.. పగలనక.. బారులు తీరినా.. ఒక బస్తా యూరియా కూడా అందకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. యూరియా కోసం రైతులు శనివారం పెద్ద సంఖ్యలో అమరచింత మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాల ముందు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆగ్రో రైతు సేవ కేంద్రంతో పాటు నాగల్ కడుమూరు గ్రామంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద ఉదయం ఆరు గంటల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో చేరి క్యూ లైన్‌లో నిలబడ్డారు. మధ్య రాత్రి రెండు ఆగ్రో కేంద్రాల వద్ద యూరియా స్టాక్ వచ్చిందని తెలుసుకున్న రైతులు పాస్ పుస్తకాలతో భారీగా వచ్చారు. దీంతో ఫర్టిలైజర్ యజమానులు మాత్రం ఒక పట్టా పాస్ పుస్తకానికి రెండు యూరియా బస్తాలు మాత్రమే అందించారు. క్యూ లైన్‌లో నిలబడ్డ చాలా మంది రైతులకు చివరి వరకు యూరియా అందలేదు. స్టాక్ అయిపోయిన వెంటనే రైతులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.

ఏది ఏమైనా అధికారుల పర్యవేక్షణ లోపంతో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరులుతున్నదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

స్పోర్ట్స్ స్కూల్‌కి విద్యార్థిని ఎంపిక

దామరగిద్ద, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని జీపీఎస్ పాఠశాలకు చెందిన కావలి అక్షయ 4వ తరగతికి గాను కరీంనగర్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అక్షయ స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపిక పట్ల సన్మానించి అభినందించారు. అక్షయకు బ్యాగు, బూట్లు, అందించారు. పీటీ రమణ, ఉపాధ్యాయుడు నాగేందర్ పాల్గొన్నారు.


కావలి అక్షయను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సర్కార్ బడులకు సాంకేతికత

- ఆచరణ దిశగా అధికారుల అడుగులు
- ఏఐ పాఠాల అమలుకు అనుకూలం



అయిజ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సర్కార్ బడులకు సాంకేతికత చేకూరనుంది. దీంతో ఏఐ(కృత్రిమ మేధా) పాఠాలతో పాటు, విద్యార్థుల వివరాలు, పాఠశాల సంబంధిత అంశాలను సైతం ఆయా పాఠశాలల నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 280 ప్రాథమిక, 85 ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలకు బీఎస్ఎన్ఎల్ ద్వారా ఉచిత ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించనున్నారు. ఈ మేరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు కనెక్షన్‌లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు సంబంధిత బీఎస్ఎన్ఎల్ అధికారులు, సిబ్బంది ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. అవసరమైన మేరకు వివరాలు సేకరించే పనుల్లో అధికారులు నిమగ్నమై ఉన్నారు.

లాభం చేకూరుతుంది ఇలా...

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉచిత ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తే ఉపాధ్యాయులు, విద్యార్థులకు మేలు చేకూరనుంది. ఇప్పటికే పాఠశాల ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు, పాఠశాలకు కంప్యూటర్లు అందచేశారు ఇంటర్‌నెట్ సౌకర్యం లేని కారణంగా వాటిని ఉపయోగంలోకి తీసుకురాలేకపోతున్నారు. ప్రస్తుతం ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తే వాటి ఉపయోగం ఉపాధ్యాయులు, విద్యార్థులకు చేకూరనుంది. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సైతం అందులో నమోదు చేసే వీలుంది. ప్రగతి నివేదికలు, పాఠశాల వివరాలు ఆన్‌లైన్‌లో పంపేందుకు ప్రస్తుతం ఉపాధ్యాయులు ఇంటర్‌నెట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇంటరాక్టివ్ ప్యానెల్ బోర్డులకు ఉపాధ్యాయులు తమ సెల్‌ఫోన్‌లోని హాట్‌స్పాట్ వైఫై కనెక్షన్ ఇచ్చి ప్యానెల్‌కు నెట్ సౌకర్యం కల్పించుకుని విద్యాబోధన సాగిస్తున్నారు. పాఠశాలలకు నెట్ సౌకర్యం కల్పిస్తే ఈ సమస్యలు తీరి విద్యాభివృద్ధికి ఉపయోగపడే వీలుంది. వేగవంతమైన ఆధునిక సాంకేతికత బోధన అందటంతో పాటు అవసరమైన సమాచార సేకరణతో పాటు సరఫరా సైతం స్పీడందుకుని చురుకుగా విద్యాబోధన సాగుతుంది. ఆ దిశగా అధికారులు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పనకు పనులు వేగవంతం చేయాల్సిందిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి

ప్రభుత్వ బీఎస్ఎన్ఎల్ కంపెనీ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించనున్నారు. ఈ మేరకు సమాచారం అందింది. దీనితో పాఠశాలలకు ఇంటర్‌నెట్ అవస్థలు తప్పనున్నాయి. ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. బీఎస్ఎన్ఎల్ అధికారులు పాఠశాలల వివరాలు సేకరించారు. పాఠశాలలను పరిశీలించటం కూడా జరిగినది. ఆ దిశగా పనులు త్వరలో ప్రారంభించనున్నారు.

- శాంతిరాజు, జిల్లా విద్యాశాఖ సమన్వయ అధికారి


చిన్నతాండ్రపాడులో ఏఐ పాఠాలు వింటున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్య

● టీజీ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమవర్ధిని,



కోస్గి రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నామని గుండుమాల్ టీజీ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమవర్ధిని తెలిపారు. శనివారం ఆమె 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

మాడల్ స్కూల్‌లో 6 నుంచి 12 తరగతుల వరకు మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

మొత్తం 570 మంది విద్యార్థులు ఉన్నారు.

ఉపాధ్యాయుల కొరత ఉందా?

ఉపాధ్యాయుల కొరత లేదు. రెగ్యులర్, అవర్లీ బేస్డ్ టీచర్లు సరిపడా ఉన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందిస్తున్నారా?

స్కూల్ లెవల్‌లో ఐటీ, ఐటీఈఎస్, ఇంటర్ లెవెల్‌లో మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కోర్సులను అందిస్తున్నాం.

పాఠశాల శుభ్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా నియమించిన సిబ్బంది సహకరించకపోవడంతో పాఠశాలలో పరిశుభ్రత కుంటుపడింది. త్వరలో చర్యలు తీసుకుంటాం.

న్యూస్ బాక్స్

మల్లెపల్లి వాగును పరిశీలించిన తహసీల్దార్

ఊట్కూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో శనివారం తహసీల్దార్ చింత రవి, ఎస్‌ఐ రమేష్ మల్లెపల్లి వాగును పరిశీలించారు. వాగు అంచున ప్రజలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

మక్తల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మక్తల్ లయన్స్‌క్లబ్ ఆఫ్ భీమా ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎల్లమ్మకుంట రోడ్‌లో ఉన్న మహాత్మ జ్యోతీబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు శంకర్ దృష్టి లోపం ఉన్నవారికి అద్దాలు, మందులు పంపిణీ చేసి, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సత్యఆంజనేయులు, అంజన్‌ప్రసాద్, ఆడెం సత్యనారాయణ, సుగూరు జైపాల్‌రెడ్డి, మామిళ్ల పృథ్వీ, అంబదాస్, రమేష్ తదితరులున్నారు.

సిద్ధ లింగేశ్వరస్వామికి మాజీ ఎమ్మెల్యే పూజలు

మాగనూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరేడుగాం గ్రామంలోని పక్షమాద్రి విరక్త సంస్థానంలో శ్రీసిద్ధ లింగ మహాస్వామికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాస్వామి పీఠాధిపతులు 21 రోజులు మౌనదీక్ష ముగించుకున్న సందర్భంగా స్వామివారికి శాలువా, పూలమాలతో సన్మానం చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహగౌడ్, బీఆర్‌ఎస్ మాగనూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు ఉన్నారు.

'బలవంతపు భూసేకరణ ఆపాలి'

నారాయణపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బలవంతపు భూసేకరణ ఆపాలని భూనిర్వాసితుల సంఘం ఉపాధ్యక్షుడు ధర్మరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన దీక్షలు శనివారం 33వ రోజుకు చేరుకున్నాయి. కాన్రేవుపల్లి భూనిర్వాసితులు దీక్షలో పాల్గొని, మాట్లాడారు. న్యాయమైన పరిహారం అందేదాకా ఉద్యమాన్ని ఆపేది లేదని వారు పేర్కొన్నారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, అధ్యక్షుడు మశ్చేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, సింగారం హనుమంతు తదితరులు మాట్లాడారు.

వాడవాడలా కృష్ణాష్టమి

» కమనీయంగా పాల ఉట్ల వేడుకలు

» గోపిక, కృష్ణ వేషధారణలో చిన్నారుల కోలాహలం



పేట శిశుమందిర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు



మాగనూరులో పాల ఉట్టిని కొడుతున్న విద్యార్థులు

నారాయణపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నారాయణపేటలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వాడవాడలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా పాల ఉట్లను పగులకొట్టేందుకు చిన్నారులు, యువత పోటీ పడ్డారు. గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలకరించారు. నృత్య ప్రదర్శనలు, ఉట్ల వేడుకల నడుమ కృష్ణాష్టమి వేడుకలు అంబరాన్నంటాయి. పేట చౌక్‌బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో చౌక్‌బజార్‌లో 25 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన పాల ఉట్టిని ఎస్‌ఎస్‌కే సమాజ్ యువకులు పగులగొట్టారు. శిశుమందిర్, హంసవాహిని, వైదిక పాఠశాలలతో పాటు పలు పాఠశాలల చిన్నారుల వేషధారణలు, కోలాటాలు పురవీధుల గుండా కొనసాగాయి. మిత్ర మండలి సభ్యులు, అఖిలపక్షం నాయకులు, వీహెచ్‌పీ, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. శక్తిపీఠంలో స్వామి శాంతానంద ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డీఎస్పీ లింగయ్య, మిత్రమండలి అధ్యక్షుడు హరినారాయణభట్టడ్, భీమ్‌చందర్‌గౌడ్, టౌన్ బిల్డర్ వెంకట్రాములు, కన్న శివకుమార్, ప్రవీణ్, మురళీభట్టడ్ తదితరులున్నారు.

● కోస్గి : పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కృష్ణుడి అవతారంలో ఉట్టి కొట్టి అందరినీ అలరించారు. కృష్ణవేణి పాఠశాల, వేద ఉన్నత పాఠశాలతో పాటు, గుండుమాల్ మండలంలోని వికాస్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు చూడముచ్చటగా సాగాయి.

● మరికల్ : మండల కేంద్రంలోని హనుమాన్‌వాడలో శ్రీకృష్ణుడి విగ్రహానికి అర్చకుడు నాగరాజుశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో పురవీధుల గుండా ఊరేగించారు. చిన్నారులు గోపికలు, కృష్ణుడి వేషధారణలో గ్రామస్థులను ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాల ఉట్లను కుర్వ యాదవులు ఒకరిపై ఒకరు ఎక్కి పగులగొట్టారు. కార్యక్రమాన్ని తిలకించడానికి మహిళలు, చిన్నారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, అధిక సంఖ్యలో తరలివచ్చారు.

● దామరగిద్ద : మండల పరిధిలోని కానుకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో వచ్చి ఉట్టి కొట్టారు. హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● నారాయణపేట రూరల్ : మండలంలోని లోకపల్లి వేణుగోపాల స్వామి దేవాలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి డోలారోహణం చేశారు. అనంతరం ఉట్టుకొట్టి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బీకేఎస్ సభ్యులు లోకపల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

● కృష్ణ : మండల పరిధిలోని గుడెబల్లూరు స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ డోలారోహణ ఉత్సవం, ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్థానిక యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు సోమశేఖర్‌గౌడ్, నల్లే నర్సప్ప, పిట్టల సిద్దప్ప, అనసూయమ్మ, శరణగౌడ, సిద్దార్థ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

● మాగనూరు : మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయంలో శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహానికి విశేష పూజల అనంతరం గ్రామంలో ఊరేగించారు. పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పాల ఉట్ల కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాల ఉట్లను కొట్టిన సీనియర్, జూనియర్ విద్యార్థులకు రూ.1116 నగదు బహుమతి ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు ప్రహ్లాద్‌రెడ్డి, కరస్పాండెంట్ డి.నరసింహులు, హెచ్‌ఎం వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ధన్వాడ/నర్వ : మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు పాట ఉట్లను కొట్టారు.

● ఊట్కూర్ : మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో కృష్ణాష్టమిని వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో శ్రీకృష్ణుడి డోలారోహణం జరిపించారు. గ్రామ పురవీధుల గుండా కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. శ్రీకృష్ణ చౌరస్తాలో ఉట్టి కొట్టే కార్యక్రమం వైభవంగా జరిగింది.



పేట చౌక్‌బజార్‌లో శ్రీకృష్ణుడి పూజల్లో ఎస్‌ఐ, మిత్రమండలి, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు



కృష్ణ మండలం గుడెబల్లూరులోని లక్ష్మీవేంకటేశ్వర దేవాలయంలో శ్రీకృష్ణ డోలారోహణం చేస్తున్న అర్చకులు



మరికల్‌లో పాల ఉట్టిని కొడుతున్న యాదవులు

వేణుగోపాలస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



స్వామివారికి పట్టు వస్త్రాలు తెస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత

మక్తల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యాదవనగర్‌లో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం మొదటిసారిగా మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు వల్లభాపుర దత్తక్షేత్రం నుంచి కలశాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం మంత్రి సతీమణి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పునఃనిర్మాణానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, కట్ట సురేష్‌కుమార్‌గుప్తా, రవికుమార్, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి నర్సిములు, కావలి శ్రీహరి, కట్ట వెంకటేష్, కావలి ఆంజనేయులు, జి.నాగరాజు, ఓబ్లేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి పాల్గొన్నారు.

నేడు పాల ఉట్లు

పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటలకు పాల ఉట్ల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

'హైందవ చైతన్యమే లక్ష్యం'

మక్తల్/ఊట్కూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): హైందవ చైతన్యమే లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని వీహెచ్‌పీ జిల్లా గౌరవ సలహా సభ్యుడు భీంరెడ్డి తెలిపారు. పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయం చౌరస్తా వద్ద విశ్వగురువు చిత్రపటానికి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ 1964లో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు విశ్వహిందూ పరిషత్ స్థాపించారన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు నారాయణపేట తిలక్ మార్గ్, అంబేడ్కర్ చౌరస్తా, నేతాజీమార్గ్ చౌరస్తాలో నూతన కాషాయ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, బజరంగదళ్ నాయకులు పసుల భీమేష్, రాహుల్, భీమన్న, శివ, పరుశరాం, నర్సింహారెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అదేవిధంగా, ఊట్కూర్‌లో కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు యంగలి రాములు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు హిందూ ధర్మపరిరక్షణకు పాటుపడాలని కోరారు. వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు భీంరాజు, ప్రఖండ అధ్యక్షుడు వెంకటనారాయణ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు నర్సింగప్ప, అనిల్, భరత్, భాస్కర్, కొండన్‌గోపాల్, రణవీర్ తదితరులున్నారు.



మక్తల్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజ చేస్తున్న నాయకులు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నారాయణపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట ప్రధాన రోడ్డు ఎక్లాస్‌పూర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 49 వాహనాలను గుర్తించి రూ.23,500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపొద్దని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని, మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్‌ఐ తెలిపారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నారాయణపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రాబోయే గణేష్, దసరా, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నారాయణపేట సెంటర్ చౌక్‌బజార్‌లో మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలను ఎస్‌ఐ ప్రారంభించి, మాట్లాడారు. అంతకు ముందు శ్రీకృష్ణుడి విగ్రహానికి వారు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చౌక్‌బజార్ మిత్రమండలి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. నారాయణపేట బ్రహ్మణవాడి కృష్ణ దేవాలయంలో అర్చకుడు మంజునాథ్ జ్యోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షురాలు సురేఖ, కార్యదర్శి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మురళీ భట్టడ్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు

నారాయణపేట/ దామరగిద్ద, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.రాజ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్, మద్యం నుంచి యువతను కాపాడుకుందాం.. నవభారతాన్ని నిర్మించుకుందాం' అనే వాల్ పోస్టర్‌ను సభ్యులతో కలిసి శనివారం నారాయణపేటలో రాజ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువులు పూర్తయిన తర్వాత యువత భవిష్యత్‌పై దృష్టి సారించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, నల్ల వెంకటేష్, సంతోష్, శివరాజ్, నర్సింహనాయుడు, అశోక్, సంతోష్, నందుకుమార్, నర్సింహ, శ్రీనివాస్, అనిల్, నాగురావు, చామకూర నగేష్, రాజప్పగౌడ్, హరికృష్ణ ప్రభుజీ, రాజు, రాంకోటి తదితరులున్నారు.

అదేవిధంగా, దామరగిద్ద మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్, పీవైఎల్ జిల్లా కోశాధికారి పి.మధు మాదక ద్రవ్యాల నిర్మూలనపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఎస్‌ఐ రాజు, పోలీస్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు టి.మహేష్, బి.కృష్ణ, మండల నాయకులు రాజు, నరసింహ, రైతు సంఘం జిల్లా నాయకుడు తాయప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● మరికల్ పీహెచ్‌సీ వైద్యుడు రాఘవేందర్‌రెడ్డి

మరికల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల పుట్టుకను అరికట్టాలన్నారు. ఇంటి చుట్టూ నిల్వ నీటిని ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల్లో చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. అలాగే ఇంట్లో దోమ తెరలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, దోమకాటు వలన మలేరియా, డెంగీ, మెదడువాపు, చికున్‌గున్యా వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పిల్లలకు చిరుతిళ్లు తినకుండా చూడాలని, ఇంట్లోనే వేడిగా భోజనాన్ని తినే అలవాటు చేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ప్రతీ శుక్రవారం గ్రామాల్లో డ్రైడే నిర్వహిస్తున్నామన్నారు.

'ఏఐయూకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలి'



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఏఐయూకేఎస్ నాయకులు

దామరగిద్ద, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఈనెల 25, 26 తేదీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు అన్నారు. శనివారం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ దేశంలో రైతు వ్యతిరేక నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సంఘం జిల్లా కోశాధికారి టి.తాయప్ప, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్, పీవైఎల్ జిల్లా కోశాధికారి పి.మధు, జిల్లా నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు

కోస్గి/మద్దూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కోస్గి పట్టణ శివారులో గల పాతరగడ్డ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు కనుల పండువగా కొనసాగాయి. శ్రావణమాసం నాలుగవ శనివారం సందర్భంగా ఆలయంలో భక్తులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోస్గి, సంపల్లి గ్రామ రైతులు తమ ఎద్దులబండ్లను ఆలయం చుట్టు తిప్పారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు.

అదేవిధంగా, మద్దూర్‌లోని పాతబస్టాండ్ ఆంజనేయస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం జల్దిబిందెను ఊరేగించారు. మధ్యాహ్నం స్వామివారి శోభాయాత్రను పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మునిసిపాలిటీ పరిధిలోని రెనివట్లలో కనకాద్రి స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా రెట్టపట్ల కార్యక్రమం జరిగింది. పోటీల్లో గెలుపొందిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మద్దూర్ పాత బస్టాండ్‌లో జరిగిన ఆంజనేయస్వామి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



సామన్‌పల్లిలో కలశ ఊరేగింపునకు హాజరైన భక్తులు



పాతరగడ్డ ఆంజనేయస్వామి మూలవిరాట్

సామన్‌పల్లిలో పుష్కర స్నానం

మక్తల్ : మండలంలోని సామన్‌పల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారికి పవిత్ర కృష్ణానది నుంచి తీసుకువచ్చిన నీటితో పుష్కరస్నానం చేయించారు. ఏటా మాదిరిగా భక్తులు వల్లభాపుర దత్తక్షేత్రం నుంచి పాదయాత్రగా కలశాన్ని గ్రామంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చిన్నారుల దాండియా నృత్యాలు, కోలాటం, అడుగుల భజనతో అలరించారు. స్వామివారి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అలుగు పారిన చెరువులు



ధన్వాడలో అలుగు పారుతున్న పెద్ద చెరువు



కర్ని అలుగును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట/ధన్వాడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని పలు చెరువులు అలుగు పారుతున్నాయి. నారాయణపేట, ధన్వాడ మండలాల్లోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. నారాయణపేట కొండారెడ్డిపల్లి చెరువు నిండి శనివారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. అలాగే, ధన్వాడ పెద్ద చెరువు శనివారం ఉదయం నుంచి అలుగు పారుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెరువులకు భారీగా వరద నీరు చేరుకోవడంతో అలుగు పారుతున్నాయి. దీంతో ప్రజలు చెరువులకు బారులు తీరారు. అలుగు పారే దృశ్యాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్నారు.

అలుగు సమస్యకు పరిష్కారాలు

మక్తల్ : మక్తల్ మండలంలోని వివిధ గ్రామాల్లోని చెరువుల అలుగు సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయ రవికుమార్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని గోలపల్లి, రుద్రసముద్రం, కర్ని, ముస్లాయిపల్లి చెరువు అలుగు ప్రాంతాలను పరిశీలించామన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో అలుగు పారిన సమయంలో రోగులు, గర్భిణులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నూరుద్దీన్, సావిత్రి తదితరులున్నారు.